అవినీతిపై అక్షర సమరం
# మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక






ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | శనివారం 29 మార్చి 2025 | పేజీలు : 4 | వెల : 3/-





- తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన జెండా...
- తెలుగు వారిని అభివృద్ధి పథాన నడిపించిన జెండా...
- తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిన జెండా...
- టీడీపీని లేకుండా చేయాలనుకున్న వారు కాలగర్భంలో కలిసిపోయారు: చంద్రబాబు
- మంగళగిరి ఎన్టీఆర్ భవన్ లో వేడుకలు
- హాజరైన పార్టీ అధినేత చంద్రబాబు
- పార్టీకి మనం అందరం వారసులం... నేను టీమ్ లీడర్ మాత్రమే అన్న చంద్రబాబు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, చంద్రబాబు నాయుడు 43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ..మన తెలుగుదేశం పార్టీ అని, 'అన్న' నందమూరి తారకరామారావు దివ్య ఆశీస్సులతో... సంచలనంగా ఆవిర్భవించిన తెలుగుదేశం దేదీప్యమానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగగుణమేనని సీఎం చంద్రబాబు అన్నారు. పీకపై కత్తిపెట్టినా 'జై తెలుగుదేశం' నినాదం తప్ప వేరే మాట వినిపించని గొంతుక ఉండే కార్యకర్తలు ఉన్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం అని అన్నారు.

నేడు (మార్చి 29) తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జాతీయ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ శ్రేణులకు ప్రత్యేక సందేశం వెలువరించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన వేడుకలకు చంద్రబాబు హాజరయ్యారు. చంద్రబాబు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర హోంమంత్రి అనిత, ఇతర నేతలు పార్టీ జెండాను ఎగురవేసి, ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ... ఒక మహనీయుడి విజన్ కు ప్రతిరూపమే తెలుగుదేశం పార్టీ అని అభివర్ణించారు. ఒక ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టీడీపీ... పార్టీ పెట్టిన 9 నెలలకే అధికారం దక్కించుకున్న ఏకైక పార్టీ టీడీపీ అని పేర్కొన్నారు. అనేక విప్లవాత్మక పథకాలతో పేదల సంక్షేమానికి నాంది పలికిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. అటువంటి చారిత్రాత్మక పార్టీకి మనందరం వారసులం... నేను టీమ్ లీడర్ ను మాత్రమే అని చంద్రబాబు స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీని లేకుండా చేయాలని చాలామంది చాలా - మిగతా3లో



## ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతించొద్దు

- ప్రధానికి రాహుల్ లేఖ
- పర్యావరణపరంగా ఎదురయ్యే పరిణామాలను పరిగణనలోకి తీసుకోకుండా, కోస్తాతీర కమ్యూనిటీల తీవ్ర నిరసలను పట్టించుకోకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌ను టెంటర్లు పిలవడం సరికాదు
- ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తాము జీవనోపాధి కోల్పోతామంటూ లక్షలాది మంది లక్షలాది మంది మత్స్యకారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు

### ఎత్తిన పసుపు జెండా దించని

# సైన్యమే మన బలం!

- కార్యకర్త గుర్తింపు కోసం ఇంటా, బయటా పోరాడతా
- పనిచేసే వారికే పదవులు ఇవ్వాలన్నది మా విధానం
- పార్టీలో యువరక్తం నింపేందుకు సహకరించండి
- సంక్షేమ సారధి ఎన్టీఆర్... అభివృద్ధి ప్రదాత చంద్రన్న
- టిడిపి ఆవిర్భావ సభలో ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి:**

పసుపు జెండా మనకు ఎమోషన్%ౌ%43 ఏళ్ల ప్రయాణం లో ఎన్నో విజయాలు చూసాం, మరెన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నాం.. ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన పసుపు జెండా మాత్రం దించని కేడర్ మనకు మాత్రమే సొంతమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన సభలో లోకేష్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం, మొదటి గెలుపు ఒక చరిత్ర. రాజకీయాల్లో రికార్డులు కొట్టాలన్నా, వాటిని తిరగరాయాలన్నా అది మనకే సాధ్యం. మూడు అక్షరాలు - మిగతా3లో



# టీడీపీలో వారికి సముచిత స్థానం..

- కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు
- పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి
- కూటమి ప్రభుత్వ ఆలోచనలు ప్రజలకు వివరించాలి
- దేశ చరిత్రలో ఎన్నో పార్టీ వచ్చాయని.. పోయాయి కానీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పార్టీ టీడీపీ
- తెలుగుదేశం పార్టీ తనకు కన్నతల్లితో సమానం

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి ఢిల్లీ:**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని.. కూటమి ప్రభుత్వ ఆలోచనలు ప్రజలకు వివరించాలని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు సీఎం చంద్రబాబు టీడీపీలో సముచిత స్థానం - మిగతా3లో


## పాఠకులకు, శ్రేయోభిలాషులకు, ప్రకటనకర్తలకు ఉగాది శుభాకాంక్షలు




**సెలవు**

ఉగాది సందర్భంగా కార్యాలయానికి ఆదివారం సెలవు. కావున సోమవారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం మంగళవారం.

## భారీ ఎన్‌కౌంటర్..

- 20 మంది మావోయిస్టుల మృతి
- గోగుండ అటవీ ప్రాంతంలో కూంబింగ్
- కాల్పుల్లో మావోయిస్టులకు భారీగా నష్టం
- ఘటనా స్థలం నుంచి ఆయుధాలను, పేలుడు పదార్థాలను స్వాధీనం
- కాల్పుల్లో మావోయిస్టు కమాండర్ డీవీసీఎం జగదీష్ మృతి చెందాడని ప్రచారం



## 'స్థానిక 'సంస్థల ఎన్నికల్లో అక్రమాలపై ఈసీ మౌనం ఎందుకు?'



- ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై ఈసీ కఠిన చర్యలు తీసుకోవాలని
- వీడియోల రూపంలో సాక్ష్యాలు ఉన్నా ఈసీ ఎందుకు మౌనం పాటిస్తుందని
- స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్రమాలకు వంతపాడిన అధికారులపై కఠిన చర్యలకు తాము డిమాండ్ చేస్తున్నా
- వైఎస్సార్ సీపీ నేత, మాజీ మంత్రి మేరుగ నాగార్జున

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి తాడేపల్లి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై ఈసీ కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ నేత, మాజీ మంత్రి మేరుగ నాగార్జున డిమాండ్ చేశారు. వీడియోల రూపంలో సాక్ష్యాలు ఉన్నా ఈసీ ఎందుకు మౌనం పాటిస్తుందని ప్రశ్నించారు మేరుగ. ఈరోజు(శనివారం) తాడేపల్లి వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రెస్ మీట్ లో మాట్లాడిన మేరుగ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్రమాలకు వంతపాడిన అధికారులపై - మిగతా3లో

# ఎత్తిన పసుపు జెండా దించని సైన్యమే మన బలం!

-మొదటిపేజీ తరువాయి

తెలుగు వారి ఆత్మగౌరవం కోసం తొడకొట్టాయి. ఆ మూడు అక్షరాలే తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారాయి. అవి మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం... ఆ ప్రభంజనం పేరే ఎన్టిఆర్.

**కరుడుగట్టిన పసుపు సైన్యమే మన బలం**

విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు 43 ఏళ్ల క్రితం తెలుగుదేశం పార్టీకి పునాది వేసారు. ఆ ముహూర్తబలం గొప్పది.. పునాది గట్టిది. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగువాడి సత్తా ఏంటో ఢిల్లీకి తెలిసేలా చేసిన దమ్మున్న నాయకుడు అన్న ఎన్టీఆర్. 43ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాం. ప్రత్యర్థులు మీద పడుతున్నా మీసం మెలేసి తొడకొట్టిన అంజిరెడ్డి తాత లాంటి కార్యకర్తలు మన ధైర్యం. మెడ మీద కత్తి పెట్టి వాళ్ల నాయకుడి పేరు చెప్పమంటే జై టిడిపి, జై చంద్రబాబు అంటూ ప్రాణాలొదిలిన చంద్రయ్య లాంటి కరుడుగట్టిన కార్యకర్తలు మన పౌరుషం. ప్రత్యర్థులు కత్తులతో దాడి చేసి రక్తమోడుతున్నా పోలింగ్ బూత్ నుంచి కదలని మంజుల లాంటి కార్యకర్తలు మన దమ్ము. 43ఏళుగా పార్టీకి, పసుపు జెండాకు కాపలా కాస్తున్న పసుపు సైన్యానికి నా పాదాభివందనం.

**తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిన ఎన్టీఆర్**

సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు అన్నారు అన్న సిద్ధాంతంతో అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటివరకూ ఎన్నికష్టాలు ఎదురైనా అదే స్ఫూర్తితో పనిచేస్తున్నాం. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్ – దేశానికి అభివృద్ధిని పరిచయం చేసింది మన పేదల పెన్నిధి చంద్రన్న. తెలుగువారి ఆత్మగౌరవం ఢిల్లీకి తెలిసేలా చేసింది అన్న ఎన్టీఆర్ – తెలుగువారిని ప్రపంచపటంలో పెట్టింది చంద్రన్న. రూ.2 లకే కిలో బియ్యం, నిరుపేదలకు పక్కా ఇళ్లు, గురుకుల పాఠశాలలు, మహిళలకు ఆస్తిహక్కు, వృద్ధాప్య పింఛను లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశానికి పరిచయం చేసింది టిడిపి. చదువుకున్న యువతకు సీట్లు ఇచ్చింది టిడిపి. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసింది టిడిపి బిసిలకు ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యం ఇచ్చింది టిడిపి. కుల వివక్ష లేకుండా చేసింది టిడిపి.

**మనకు గల్లీ తెలుసు... ఢిల్లీ తెలుసు!**

మనకి గల్లీ పాలిటిక్స్ తెలుసు – ఢిల్లీ పాలిటిక్స్ తెలుసు. జాతీయ రాజకీయాల్లోనూ సైకిల్ ముద్ర ఉంది. కేంద్ర ప్రభుత్వాలను శాసించే అవకాశం వచ్చినా ఎప్పుడూ స్వార్థానికి వాడుకోలేదు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం అని చెప్పిన ఏకైక పార్టీ టిడిపి. అబ్దుల్ కలాం గారిని రాష్ట్రపతి చేయడం లో మన కృషి ఉంది. జిఎంసి బాలయోగి గారిని పార్లమెంట్ కు మొదటి దళిత స్పీకర్ చేసింది మనమే. అంబేద్కర్ గారికి భారతరత్న రావడంలో కీలకపాత్ర పోషించాం. హైవేల నిర్మాణం, విద్యుత్, టెలికం, ఐటీ రంగాలు, డిజిటల్ పేమెంట్స్ ఇలా అనేక సంస్కరణలు తీసుకురావడం లో కీలక పాత్ర పోషించాం. తెలుగు దేశం జెండా పీకేస్తాం అని ఎంతో మంది వచ్చారు. అలాంటి వారు అడ్రెస్స్ లేకుండా పోయారు.

**అరాచకానికి ఎదురొడ్డాం...ప్యాలెస్ లు బద్దలుగొట్టాం**

2019 వరకూ మనం చూసిన రాజకీయం వేరు, 2019 నుండి 2024 వరకూ మనం చూసిన రాజకీయం వేరు. అయిదేళ్లు గతంలో ఎన్నడూ చూడని అరాచక పాలనను మనం ఎదుర్కొన్నాం. మన దేవాలయం పై దాడి చేస్తే వెన్నుచూపకుండా ఎదురునిలబడ్డాం. మన అధినేత ఇంటికి తాళ్లు కడితే తాళ్లు తెంచుకొని పోరాడాం. క్లైమోర్ మైన్ల కే భయపడని బ్లడ్ మనది. కామిడీ పీసులకు భయపడతామా? నలుగురు ఎమ్మెల్యేలను లాక్కొని ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తాం అన్నవారికి ప్రతిపక్ష హోదా లేకుండా ఇంటికి పంపాం. ప్యాలెస్ లు బద్దలు కొట్టాం. 2024 ఎన్నికల్లో మన స్ట్రయిక్ రేట్ 94 శాతం. 58 శాతం ఓట్ షేర్. 8 ఉమ్మడి జిల్లాలు క్లీన్ స్వీప్ చేశాం. మొన్న జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 65 శాతం ఓట్ షేర్ సాధించాం. ప్రజలు ప్రజా ప్రభుత్వం కావాలని కోరుకున్నారు. వారి ఆకాంక్ష మేరకే ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుంది.

**పేదరికం లేని సమాజమే టిడిపి లక్ష్యం**

పేదరికం లేని సమాజమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం. రూ.200 పెన్షను రెండు వేలు చేసింది మనమే. ఇప్పుడు నాలుగు వేల పెన్షన్ ఇస్తుంది మనమే. దివ్యాంగులకు రూ.6వేలు, పూర్తిగా మంచానికి పరిమితం అయిన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. దేశంలో అత్యధిక పెన్షన్ ఇస్తుంది మనమే. దీపం పథకం కింద ఉచితంగా సుమారుగా కోటి సిలిండర్లు అందజేశాం. 16,347 పోస్టులతో త్వరలోనే డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం. అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే మ్యానిఫెస్టోలో ఇచ్చిన 177 హామీల్లో పూర్తి స్థాయిలో అమలు చేసినవి 55, పాక్షికంగా అమలు చేసినవి 49 అంటే దాదాపు సగానికి పైగా హామీలు అమలయ్యాయి. మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకారులకు రూ. 20 వేలు ఆర్థిక సాయం చేస్తాం.త్వరలోనే పి4 కార్యక్రమం కూడా ప్రారంభం కాబోతుంది.

**కార్యకర్తలకు తగిన గుర్తింపునిస్తాం**

తెలుగుదేశం పార్టీ లో కార్యకర్తే అధినేత. ఈ మాట నేను ఊరికే అనడం లేదు. దేశంలో కార్యకర్తలకు గౌరవం ఇచ్చే ఒకే ఒక్క పార్టీ టిడిపి. మంచి చేస్తే మెచ్చుకుంటారు. తప్పు చేస్తే తాట తీస్తారు. కోటి సభ్యత్వాలు అనేది ఒక ప్రాంతీయ పార్టీకి అసాధ్యమైన రికార్డు. దాన్ని మనం సాధించాం. కేవలం 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు నమోదు చేశాం. ఏపీలో... 1 కోటి 53 వేల 551 సభ్యత్వాలు, తెలంగాణాలో... 1,78,041 సభ్యత్వాలు.. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు మొత్తం... 1 కోటి 2 లక్షల 35 వేల 857 సభ్యత్వాలు నమోదయ్యాయి. ప్రమాద బీమా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాం. కార్యకర్తల సంక్షేమం కోసం ఇప్పటివరకు సుమారు రూ.140 కోట్లు ఖర్చు చేసింది టిడిపి. కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తాం. 2004లో ఫ్యాక్షన్ గొడవల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లలను చదివించి ఉద్యోగాలకు వచ్చేవరకు నిలబడింది చంద్రబాబు. పాదయాత్రలో ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలను కలిశా. ప్రస్తుతం వారు వివిధ కంపెనీల్లో ఉన్నతస్థాయికి చేరారు. దేశ చరిత్రలో ఏ పార్టీలో అది జరగలేదు. అలాంటి నాయకుడు అధ్యక్షుడిగా ఉండటం మన అదృష్టం.

**పనిచేసే వారికి ప్రమోషన్ ఇస్తా**

కార్యకర్తల కోసం నేను బయట ఎంత పోరాడతానో పార్టీలో కూడా అంతే పోరాడతాను. నా లక్ష్యం ఒక్కటే పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు, నాయకులను గుర్తించడమే. గ్రామ స్థాయి నాయకుడు రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదగాలి అనేది నా కోరిక. పార్టీ ముందు ఒక ప్రతిపాదన ఉంచాను. రెండు టర్మ్ లు ఒక పదవి చేసిన తరువాత పైకి అయినా వెళ్ళాలి లేదా ఒక టర్మ్ గ్యాప్ అయినా తీసుకోవాలి. ఇది జరిగితే పార్టీలో కదలిక వస్తుంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా 4వసారి పనిచేస్తున్నా. పార్టీలో ప్రక్షాళన నాతోనే మొదలు పెట్టండి. యువకులకు రాజకీయాల్లోకి రావాలనే కోరిక వస్తుంది. నా స్టయిల్ ఒక్కటే... సీనియర్లను గౌరవిస్తా ... పనిచేసే జూనియర్లకు ప్రమోషన్ ఇస్తా. పార్టీ మరో నలభై ఏళ్లు బ్రతకాలి అంటే కొత్త రక్తం ఎక్కించాలి. దానికి అందరి సహకారం కావాలి. పనిచేసిన వారికే పదవి అనేది నా విధానం. నాయకుల చుట్టూ కాదు ప్రజల చుట్టూ తిరిగే వారికే పదవులు ఇస్తాం. పార్టీలో పూర్తి స్థాయి ప్రక్షాళన చేస్తాం. త్వరలోనే అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తున్నాం.

**రెడ్ బుక్ పేరు చెబితే కొందరికి గుండెపోటు**

ఇక ఎక్కడికి వెళ్లినా అందరూ రెడ్ బుక్, రెడ్ బుక్ అంటున్నారు. రెడ్ బుక్ గురించి నేను మాట్లాడాల్సిన అవసరం లేదు. రెడ్ బుక్ పేరు చెప్పగానే కొంతమందికి గుండెపోటు వస్తుంది. కొంతమంది బాత్ రూం లో జారిపడి చేతులు విరగ్గొట్టుకుంటున్నారు. అర్థం అయ్యిందా రాజా. అధికారంలో ఉన్నాం అని గర్వం వద్దు, ఇగో వద్దు. అందరం కలిసి ప్రజల కోసం పనిచేద్దాం. ప్రజల ఆశీస్సులు ఉంటేనే మనం ఉంటామన్న విషయాన్ని కార్యకర్తలు గుర్తు పెట్టుకోవాలి,

# ప్రజా సేవకు పునరంకితం అవుతామని సంకల్పం చేస్తున్నా...

-మొదటిపేజీ తరువాయి



ప్రయత్నాలు చేశారని, అలాంటి వాళ్లందరూ కాలగర్భంలో కలిసిపోయారని వ్యాఖ్యానించారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా... టీడీపీని ఏమీ చేయలేకపోయారని, పార్టీ పెట్టిన ముహూర్త బలం అటువంటిది అని అన్నారు. చరిత్రలో టీడీపీ నాటి స్వర్ణయుగం అనే రోజులు శాశ్వతంగా వస్తాయని పేర్కొన్నారు. అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి మనస్ఫూర్తిగా పాదాభివందనం చేస్తున్నానని చంద్రబాబు ఉద్వేగభరితంగా ప్రసంగించారు. “2024 ఎన్నికలు ఒక చరిత్రను సృష్టించాయి. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని నిలబెట్టాలన్న ఆలోచనతో కూటమిగా ఏర్పడ్డాం. ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి అఖండ విజయాన్ని సాధించాం. 93 శాతం స్ట్రయిక్ రేట్ తో అద్భుత విజయం నమోదు చేశాం. ఎన్నో ఆటుపోట్లు, సవాళ్లు ఎదురైనా కార్యకర్తలు ధైర్యాన్ని వీడలేదు. నేతలను, పార్టీని ఆర్థికంగా దెబ్బతీసి కుంగదీయాలని ఎన్నో కుట్రలు పన్నారు. ఆస్తులు విధ్వంసం చేసినా ఎవరికీ భయపడలేదు. ప్రతి కార్యకర్త త్యాగాన్ని గుర్తుంచుకుంటాం. కార్యకర్తలు హుషారుగా ఉంటే తెలుగుదేశం పార్టీకి ఓటమి అనేదే ఉండదు” అని చంద్రబాబు పేర్కొన్నారు.

తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన జెండా...
తెలుగు వారిని అభివృద్ధి పథాన నడిపించిన జెండా...
తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిన జెండా...
తెలుగు వారికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఇచ్చిన జెండా...
ఆడపడుచులకు అండగా నిలిచిన జెండా..
రైతన్నల కన్నీరు తుడిచి, వెన్నంటే ఉన్న జెండా...
సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాజకీయానికి అర్థం మార్చిన జెండా... బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం తెచ్చిన జెండా. .. భావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచే పాలసీలు తెచ్చిన జెండా... మన పసుపు జెండా... అని, దేశంలో మరే రాజకీయ పార్టీ కూడా తెలుగుదేశం స్థాయిలో ప్రజల జీవితాలను ప్రభావితం చేయలేదని చంద్రబాబు పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు.. ఆ తరువాత అని ప్రతి ఒక్కరు గుర్తించే పరిస్థితి ఉందని, ప్రజల జీవితాల్లో ఆ స్థాయి మార్పులు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగు దేశం అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కోటికి పైగా సభ్యత్వాలతో అసాధారణ రికార్డును సృష్టించి.. తెలుగువాడి పౌరుషంలా రెపరెపలాడుతున్న మన తెలుగు దేశం జెండాకు, ఆ జెండా మోస్తున్న కార్యకర్తలకు, నాయకులకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. చారిత్రాత్మక దినమైన నేటి రోజున...ప్రజా సేవకు పునరంకితం అవుతామని సంకల్పం చేస్తున్నానని.. ‘జై తెలుగుదేశం...జోహార్ ఎన్టీఆర్’ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# సూర్యలంక బీచ్ కు మహర్దశ

**ఒంగోలు :** బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్ ప్రాజెక్టుకు కేంద్రం పచ్చ జెండా ఊపింది. స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద సూర్యలంక బీచ్ ఫ్రంట్ అభివృద్ధికి 97.52కోట్లు కేటాయించింది. రాష్ట్ర పర్యాటక శాఖ టూరిజం సమర్పించినడీపీఆర్ కు అనుగునంగా ఈ నిధులు కేటాయింపు జరిగింది. సూర్యలంక కు వచ్చే పర్యాటకులు ప్రపంచ స్థాయి పర్యాటక అనుభూతిని పొందేలా ఈ నిధులు ఖర్చు చేస్తామని రాష్ట్ర పర్యాటకమంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ నిధుల్లో పర్యాటకానుభూతిని మెరుగుపరచడానికి, కొత్త అంశాలను రూపొందించేందుకు ?15.43 కోట్లు, షాపింగ్ స్ట్రీట్ అభివృద్ధికి ?4.37 కోట్లు, స్థి పర్యాటక వాహనాల పార్కింగ్ సదుపాయాల కోసం ?7.76 కోట్లు ఖర్చు చేస్తారు. అలాగే బ్యాక్ వాటర్ కోసం ?11.69 కోట్లు, సూర్యలంక ఎక్స్ పీరియన్స్ అభివృద్ధికి ?19.36 కోట్లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ?18 కోట్లు వినియోగించనున్నారు.ఇంతకు ముందే అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టుల కోసం కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ 172.34 కోట్లు మంజూరు చేసింది. ఈ ఆమోదంతో, ఆంధ్రప్రదేశ్‌లోని పర్యాటక ప్రాజెక్టులకు కేటాయించిన మొత్తం నిధులు ?269.86 కోట్లకు చేరాయి.బాపట్ల జిల్లా సూర్యలంకలోని బీచ్‌కు ఓ ప్రత్యేకత ఉంది. కొత్త రాజధాని అమరావతికే కాదు.. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌కు కూడా సమీపంలో ఉన్న బీచ్ సూర్యలంక. హైదరాబాద్ నుంచి 320 కిలోమీటర్ల దూరంలో ఇది ఉంది. ఇప్పటికే ఉన్న అద్దంకి-నార్కెట్‌పల్లి హైవేను నర్సరావుపేట వద్ద నుంచి బాపట్లతో కలిపేలా మరో నాలుగు వరుసల హైవేకు ఈ మధ్యనే ఆమోదం తెలిపారు. అది పూర్తైతే... హైదరాబాద్ నుంచి నేరుగా బీచ్‌కు ఫోర్‌లేన్ జాతీయ రహదారి వచ్చేస్తుంది. కోస్తా జాతీయ రహదారిని ఇప్పటికే డవలప్ చేశారు. ఇక బాపట్ల బీచ్ కేవలం సముద్ర తీరం మాత్రమే కాదు. దీంట్లోకి ఓ కెనాల్ కూడా కలుస్తుంది. దాంతో బ్యాక్‌వాటర్ టూరిజం ను కూడా డవలప్ చేయొచ్చు.అమరావతికి సముద్రతీరాన ఉన్న ప్రధాన అట్రాక్షన్ సూర్యలంక. ఇప్పటికే ఇక్కడ టూరిజం శాఖ హరిత రిసార్టులు నిర్వహిస్తోంది. ఇది కాకుండా కొన్ని ప్రైవేట్ రిసార్టులున్నాయి. సూర్యలంకను గ్లోబల్ ఐకానిక్ గా తీర్చిదిద్దాలనే సంకల్పంలో భాగంగా స్కీమ్ ఫర్ స్పెషల్ అసిస్టెన్స్ పథకం కోసం 101కోట్లకు డీపీఆర్ ఇచ్చింది. ఇందులో బీచ్ ఫ్రంట్ ను అభివృద్ధి చేయడం, లాండ్ స్కేపింగ్, ఫ్లోటింగ్ రెస్టారెంట్, సైక్లింగ్ జాగింగ్ ట్రాక్ ల అభివృద్ధి, సెయిలింగ్ క్లబ్ వంటి అంశాలున్నాయి. బీచ్‌లో ఐకానిక్ ధ్యానమందిరం కన్వెన్షన్ సెంటర్‌ను కూడా ప్రతిపాదించారు. బీచ్‌లో కలిసే కాలువపైన హౌస్ బౌటింగ్, ఫ్లొటొంగ్ రెస్టారెంట్ ను ప్రపోజ్ చేశారు. ఇది కాకుండా సూర్యలంక సమీపంలో ప్రైవేట్ భాగస్వామ్యంలో 650కోట్లతో ఫైవ్ స్టార్ హోటళ్లు, రిసార్టులు వస్తున్నాయని కూడా డీపీఆర్‌లో పేర్కొన్నారు.స్వదేశ్ దర్శన్ 2.0 ప్రాజెక్ట్ కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ చేపట్టిన ఒక పర్యాటక అభివృద్ధి కార్యక్రమం. ఇది స్వదేశ్ దర్శన్ ప్రాజెక్ట్ కి కొత్త రూపం, దీని ద్వారా దేశీయ పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పర్యాటక సర్క్యూట్‌లను అభివృద్ధి చేయడం, స్థానిక ప్రజల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడటం, రోడ్లు, హోటళ్లు, పార్కింగ్, సమాచార కేంద్రాలు వంటి మౌలిక వసతులు కల్పించడం, భారతీయ సంస్కృతి, వారసత్వం, సంప్రదాయాలను ప్రోత్సహించడం వంటివి ఈ ప్రాజెక్టులో చేపడతారు. స్వదేశ్ దర్శన్ 2.0 ప్రత్యేకంగా సమగ్ర పర్యాటక ప్రణాళికపై దృష్టి సారిస్తుంది. ఇందులో రూరల్, ఎకోటూరిజం, ఆధ్యాత్మిక, వారసత్వ పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తుంది.

## టీడీపీలో వారికి సముచిత స్థానం..



-మొదటిపేజీ తరువాయి

కల్పించారని ఉద్ఘాటించారు. దేశంలో చరిత్రలో నిలిచిపోయేలా కోటి మంది సభ్యత్వాలతో నడుస్తున్నది అంటే దానికి కారణం యువనేత లోకేష్ అని తెలిపారు. దేశ చరిత్రలో ఎన్నో పార్టీ వచ్చాయని.. పోయాయి కానీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పార్టీ టీడీపీ అని చెప్పారు. తెలుగుదేశం పార్టీ తనకు కన్నతల్లితో సమానమని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం చంద్రబాబు ఆధ్వర్యంలో కృషి చేస్తామని ఉద్ఘాటించారు. టీడీపీ అడ్రస్‌ను సవాల్ చేసిన వ్యక్తులే ప్రస్తుతం చరిత్రలో అడ్రస్ లేకుండా పోయారని అన్నారు. తమ కుటుంబానికి రాజకీయంగా అవకాశాలు కల్పించింది టీడీపీ మాత్రమేనని స్పష్టంచేశారు. కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ రథసారథులని... వారి సంక్షేమం కోసం కృషి చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

**జాతీయ రాజకీయాల్లో టీడీపీది కీలక పాత్ర: లావు శ్రీకృష్ణదేవరాయలు**

ఒక ప్రాంతీయ పార్టీగా ఎన్నో విజయాలు సాధించి.. జాతీయ రాజకీయాల్లో టీడీపీ కీలక పాత్ర పోషించిందని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు వ్యాఖ్యానించారు. తెలుగువారికి జాతీయ స్థాయిలో తెలుగుదేశం పార్టీ గుర్తింపు తెచ్చిందని చెప్పారు. ఒక ప్రాంతీయ పార్టీ జాతీయ స్థాయిలో ప్రధాన ప్రతిపక్షంగా ఎదిగిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని అన్నారు. ఒక ప్రాంతీయ పార్టీలో కోటిమంది సభ్యత్వాలు తీసుకోవడం సామాన్యమైన విషయం కాదన్నారు. కార్యకర్తలకు కేవలం టీడీపీ పార్టీలో మాత్రమే గుర్తింపు లభిస్తుందని తెలిపారు.రాబోయే కాలంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరూ కలిసి కష్టపడి పనిచేయాలని సూచించారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని... దానికోసం కార్యకర్త స్థాయి నుంచి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

## ‘స్థానిక ‘సంస్థల ఎన్నికల్లో అక్రమాలపై ఈసీ మౌనం ఎందుకు?’

-మొదటిపేజీ తరువాయి

కఠిన చర్యలకు తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. ‘ స్థానిక సంస్థల్లో జరిగిన అక్రమాల్లో ఎలక్షన్ కమిషన్ ఎందుకు మౌనం వహిస్తోంది. ఈసీ మౌనం ప్రజాస్వామ్యానికి చేటు. మున్సిపల్ ఉప ఎన్నికల సమయంలో కూడా అక్రమాలు జరిగాయి. అక్రమాలు చేసిన అధికారులపై చర్యలు తీసుకోకపోవడం దారుణం. దాడులు, దౌర్జన్యాలు చేసినా ఈసీ ప్రేక్షక పాత్ర వహించడం సరిదాదు. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి’ అని మేరుగ కోరారు.

## గూగుల్‌తో టీటీడి ఒప్పందం

**తిరుమల :** తిరుమల శ్రీనివాసుడిని దర్శించుకునేందుకు భక్తులు నానా కష్టాలు పడతారు. సుదూర ప్రాంతాల నుంచి అక్కడికి వస్తుంటారు. ఒక్కసారి శ్రీవారిని దర్శించుకుంటేచాలని కొందరు అనుకుంటారు. మరికొందరైతే ప్రతీ ఏడాది వెళ్తున్నారు. ప్రతీ రోజూ వేలల్లో భక్తులు అక్కడికి వస్తుంటారు. అయినా గంటల తరబడి భక్తులు క్యూ కాంప్లెక్సుల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.భక్తులకు వేగంగా దర్శనం అయ్యేందుకు టీటీడీ చర్యలు చేపడుతోంది. దీనికి టెక్నాలజీని వినియోగించుకోవాలని భావిస్తోంది. సీఎం చంద్రబాబు సూచన మేరకు గూగుల్‌తో ఒప్పందానికి రెడీ అవుతోంది. టీటీడీ-గూగుల్ మధ్య మరో వారంలో ఒప్పందం జరగనుంది. ఈ ఒప్పందం ప్రకారం తిరుమలకు వచ్చే భక్తుల దర్శనాలతోపాటు వసతి, వివిధ సేవల కోసం గూగుల్ సాయం తీసుకోనుంది.తిరుమలకు ఏ సీజన్‌లో భక్తులు అధికంగా వస్తున్నారు? రద్దీ ఎక్కువగా ఎక్కడ ఉంటోంది? ఏ టైమింగ్ ఎక్కువగా దర్శించుకుంటున్నారు? అనే సమాచారం టీటీడీ తెలియనుంది. అందుకు అనుగుణంగా గూగుల్ తన సేవలు అందించనుంది. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేసుకోవడానికి వీలవుతుంది.దర్శనానికి సంబందించిన విధివిధానాలు, డ్రెస్ కోడ్, స్థానికంగా అనుసరించాల్సిన నియమాల గురించి ఏఐ సాయంతో భక్తులు తెలుసుకోవడం ఇక ఈజీ అవుతుంది. దేశ విదేశాల నుంచి భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో వారి భాషల్లో సమాచారం అందించనుంది.ఒప్పందం తర్వాత గూగుల్ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు. గతంలో ఎదురైన ఘటనలు దృష్టిలో ఉంచుకుని మార్పులు చేర్పులు చేయనున్నారు. ఆ తర్వాత ఏఐని వినియోగించనున్నారు. కొన్ని దేవాలయాలు ఏఐని వినియోగిస్తున్నాయి. కేవలం భక్తులకు సమాచారం అందించడానికే పరిమితమైంది. తిరుమలలో ఏఐ సేవలు ఉచితంగా అందించడానికి గూగుల్ ముందుకొచ్చింది.గూగుల్ మ్యాప్‌ల ద్వారా ఎప్పటికప్పుడు రద్దీ గురించి భక్తులు తెలుసుకోవడం వీలవుతుంది. ముఖ్యంగా భక్తులు ఎక్కువగా గదుల కోసం సీఆర్వో కార్యాలయం వస్తుంటారు. ఆ తర్వాత అన్న ప్రసాద కేంద్రం, కల్యాణ కట్ట వద్ద రద్దీ, ఆరోగ్య కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో ఇకపై ఎవర్నీ అడగాల్సిన అవసరం ఉండదు. నేరుగా ఫోన్ ద్వారానే సమాచారం తెలుసుకోవచ్చు. వారి ఫోన్‌లకే ఆయా నోటిఫికేషన్లు వస్తాయి.తిరుమలలో గూగుల్ ఏఐ ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేయనుంది. తద్వారా అనుమానితులు, నిందితులు ఎవరైనా సంచరిస్తున్నారా? అన్నది నేరుగా విజిలెన్స్ సిబ్బందికి తెలియనుంది. దీంతో వారిపై నిఘా ఉంచేందుకు వీలవుతుంది. నిందితుల ఫొటోలు నిక్షిప్తంగా ఉంటాయి కూడా. ఏఐ ద్వారా దళారులకు అడ్డుకట్ట వేయవచ్చు. ఫలితంగా మోసపోయే భక్తుల సంఖ్య తగ్గడం ఖాయమన్నది టీటీడీ ఆలోచన.గూగుల్ ఏఐ ప్రాజెక్టు సక్సెస్ అయితే ఒక్కో భక్తుడికి శాశ్వత ఐడీ రానుంది. రాబోయే రోజుల్లో భక్తులు ఆ ఐడీ ద్వారానే దర్శనం, సేవలు, గదుల బుకింగ్ చేసుకోవచ్చు. ఆ భక్తుడు తిరుమల వచ్చినప్పుడు తన ఫోన్ ద్వారా సంబంధిత సేవలు తెలుస్తాయి.ఎవరెన్నిసార్లు దర్శనానికి వచ్చారు? ఎన్ని గదులు తీసుకున్నారనేది సమాచారం టీటీడీ వద్ద ఉండనుంది. కేవలం సమాచారానికి షేర్ చేయడానికి మాత్రమే కాకుండా రెండో వైపు తిరుమలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వారి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు అందించే అవకాశం ఉండనున్నట్లు తెలుస్తోంది.

## రాప్తేడులో రంజుగా రాజకీయం

**అనంతపురం :** రాప్తాడు.. రాయలసీమలో అత్యంత సున్నితమైన నియోజకవర్గం. ఇక్కడ రాజకీయం ఎప్పుడూ హాట్ హాట్‌గా ఉంటుంది. పరిటాల ఫ్యామిలీ వర్సెస్ తోపుదుర్తి కుటుంబం ఇందుకు కారణం. తాజాగా రాప్తాడులో పలుచోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు అలర్ట్ అవ్వడంతో ఘర్షణలు జరగలేదు.రాప్తాడు రాజకీయం మళ్లీ వేడెక్కింది. టీడీపీ వర్సెస్ వైసీపీ ఫైట్ ఉద్రిక్తతకు దారితీసింది. వివిధ స్థానాలకు గురువారం జరిగిన మండలాధ్యక్షుల ఉప ఎన్నికలు ఉద్రిక్తతకు కారణమయ్యాయి. రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి ఎంపీపీ ఎన్నిక వాయిదా పడింది. ఆ తర్వాత జరిగిన పరిణామాలు ఘర్షణకు దారితీశాయి. రాప్తాడులో అసలు ఏం జరిగిందో ఇప్పుడు చూద్దాం.ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ స్థానాలకు గురువారం మండలాధ్యక్షుల ఉప ఎన్నికలు జరిగాయి. రామగిరి, గాండ్లపెంట ఎంపీపీ ఎన్నిక వాయిదా పడింది..రామగిరి ఎంపీపీ ఎన్నిక వాయిదాపడడంతో మండలానికి చెందిన ఎంపీటీసీ సభ్యులు సుజాత, సాయిలీల, ఆదిలక్ష్మి, భారతి, వెంకటలక్ష్మి, చిన్నకొండయ్యలను బైండోవర్ చేయడం కోసం పోలీసులు పెనుకొండ తహసీల్దార్ వద్దకు తీసుకొచ్చారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఉషశ్రీచరణ్, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి, జడ్పీ ఛైర్ పర్సన్ గిరిజ అక్కడికి వచ్చారు.

# ఉగాది ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించాలి

- : అన్ని ఏర్పాట్లను వెంటనే చేపట్టాలి
- : వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,






**అంకుశం న్యూస్ అనంతపురం, మార్చి 29 :** అనంతపురం జిల్లాలోఉగాది ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా, విజయవంతంగా నిర్వహించాలని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లను జాగ్రత్తగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఉగాది ఉత్సవాల నిర్వహణపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన ప్రభుత్వం ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహించే ఉగాది ఉత్సవాల కోసం ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమం కోసం జాయింట్ కలెక్టర్ ఇంచార్జిగా ఉంటారన్నారు. మినిట్ టు మినిట్, ఇన్విటేషన్ సిద్ధం చేయాలన్నారు. ఉగాది ఉత్సవాలలో వేద పండితుల ఆశీర్వాదం, పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనం, ఉగాది పచ్చడి పంపిణీ, ఎద్దులబండి ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను అధికారులు వ్యక్తిగతంగా ఆహ్వానించాలన్నారు. ప్రోటోకాల్, బందోబస్తు, సెక్యూరిటీ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. వేసవి సందర్భంగా మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా పెట్టుకోవాలన్నారు. రెవెన్యూ భవనం డెకరేషన్ బాగా ఉండాలని, ఎంట్రెన్స్ గేట్ కూడా అలంకరించాలని, రంగోలి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, వారి సిబ్బంది పాల్గొనాలని, వారికి స్నాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ కు సూచించారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉగాది ఉత్సవాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

- ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీఓ కేశవ నాయుడు, నగర పాలక సంస్థ కమిషనర్ బాలరాజు, డిఈఓ ప్రసాద్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్ ఆదిశేష నాయుడు, జిల్లా పర్యటక శాఖ అధికారి జయకుమార్ బాబు, తహసీల్దార్ హరికుమార్, ఉద్యాన శాఖ టెక్నికల్ అధికారి పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

# మేం తప్పు చేసినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా






- మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత సవాల్
- రాప్తాడులో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- కార్యకర్తల కష్టంతోనే పార్టీ విజయం.. మాకు ఈ స్థానం దక్కిందన్న సునీత
- పెద్ద సైకో దృష్టిలో పడటానికి చిన్న సైకో పాట్లన్నీ.. ఎమ్మెల్యే సునీత

**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 29:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజే ఛాలెంజ్ చేస్తున్నాను... అనంతపురం రూరల్ సమీపంలోని పాపంపేట స్థలం విషయంలో మా తప్పు ఉన్నట్టు నిరూపిస్తే.. రాజకీయాల నుంచి తప్పుకుంటానని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సవాల్ విసిరారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తల సమక్షంలో కీ శే నందమూరి తారక రామారావు, కీ శే పరిటాల రవీంద్ర గార్ల చిత్ర పటాలకు నివాళి అర్పించి, మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఆరోజు ఎన్టీఆర్ పిలుపుతోనే పరిటాల రవి రాజకీయాల్లోకి వచ్చారన్నారు. పరిటాల రవి మరణం తర్వాత కూడా మా కుటుంబానికి అన్నివేళలా అండగా ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని గుర్తు చేశారు. ప్రాణం ఉన్నంతవరకు ఎన్టీఆర్, నారా కుటుంబాలను మర్చిపోమని ఆమె స్పష్టం చేశారు. పార్టీ ఏదైతే ఆశయం కోసం ప్రారంభించారో.. ఎన్టీఆర్ మరణం తర్వాత కూడా ఆ ఆశయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనసాగిస్తున్నారన్నారు. పార్టీ పని అయిపోయిందని చాలామంది.. చాలా మాటలు మాట్లాడినా.. మళ్లీ ఉవ్వెత్తున ఎగసి పార్టీ గెలిచి చూపించిందని సునీత అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సహకారంతో రాప్తాడు నియోజకవర్గంలో 10 నెలలలోనే 50 కోట్ల రూపాయలతో రోడ్లు నిర్మించడంతో పాటు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్తమాలు చేపట్టామన్నారు. నియోజకవర్గానికి ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు..

**ప్రకాష్ రెడ్డి ఇదే నా ఛాలెంజ్.. ఎమ్మెల్యే సునీత**

రామగిరి ఎంపీపీ ఎన్నిక నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వ్యవహరించిన తీరుతో పాటు భూముల విషయంలో ఆయన చేసిన ఆరోపణల మీద పరిటాల సునీత మరోసారి నిప్పులు చెరిగారు. ప్రకాష్ రెడ్డికి ఎందుకు అంత భయం అని ప్రశ్నించారు. 8మంది ఎంపీటీసీలు తన పార్టీ వారు ఉన్నప్పటికీ.. వారిని ఇతర రాష్ట్రాలకు తరలించి ఎన్నో పాట్లు పడ్డారన్నారు. పైగా పోలీసులపై దురుసుగా ప్రవర్తిస్తూ తానేదో దైర్యంగా నిలబడినట్టు నటిస్తున్నారన్నారు. ఇదంతా పెద్ద సైకో దృష్టిలో పడటానికి చిన్న సైకో చేస్తున్న ప్రయత్నాలని ఆమె అన్నారు. మాజీ ఎంపీ ఎక్కడ రాప్తాడు వచ్చి కూర్చుంటారోనన్న భయంతో ఇలాంటి డ్రామాలు వేస్తున్నారని సునీత అన్నారు. ఎక్కడైనా గొడవలు జరిగే అవకాశం ఉంటే బీసీ నాయకులను ముందుకు పంపుతుంరని..అధికారంలో ఉన్నప్పుడు ఆయన అన్నలు ఇద్దరు దోచుకునేందుకు ముందుంటారన్నారు. బీసీలను, ఎస్సీలను వాడుకుంటూ మొదటి నుంచి రాజకీయాలు చేస్తున్న నాయకుడు ప్రకాష్ రెడ్డి అన్నారు. రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్ తో పాటు మరికొందరు పోలీసులపై ఇష్టానుసారం మాట్లాడుతున్నారని.. దీనిపై పోలీసు శాఖ కూడా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు పాపంపేట సమీపంలో సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాలతో ఇళ్లు కూల్చివేస్తే.. దాని వెనుక తామున్నట్టు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతకన్నా దుర్మార్గమైన మాటలు మరొకటి ఉండవన్నారు. ప్రకాష్ రెడ్డి మాట్లాడితే అన్నీ పచ్చి అబద్ధాలే ఉంటాయని అన్నారు. ఒక రిటైర్డ్ జడ్జిగా వ్యవహరించిన వ్యక్తి కూడా ఇలా మాట్లాడటం సరైనది కాదన్నారు. ఈ విషయంలో తాము తప్పు చేసినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటామని ప్రకాష్ రెడ్డికి సవాల్ విసిరారు. ఇకనైనా ప్రకాష్ రెడ్డి తన పద్ధతి మార్చుకోవాలని.. లేదంటే తన స్వగ్రామం సహా నియోజకవర్గంలో ఎక్కడా అడుగుపెట్టకుండా చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా ధర్మవరం లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు!






**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 29:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ధర్మవరం టీడీపీ కార్యాలయం లో శనివారం ఘనంగా జరిగాయి. టీడీపీ నియోజకవర్గం ఇంచార్జి పరిటాల శ్రీ రామ్ ఆధ్వర్యంలో టీడీపీ పతాకం ఎగురవేసిన అనంతరం ఈ వేడుకలు జరిపారు. ఆయన వెంట రాష్ట్ర టీడీపీ నాయకులు కమతం కాటమయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షులు పరిసే సుధాకర్,శ్రీ శైలం పురుషోత్తం గౌడ్,అంబటి సనత్, కత్తుల బాబ్జి, కిరోసిన్ పోతలయ్య, భీమనేని నాయుడు చేనేత నాయకులు 15 వ వార్డు టీడీపీ నేత పల్లెం కృష్ణ,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీ రామ్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ ఎందరికో అండగా నిలిచిందని అన్నారు.ఈ సందర్భంగా ప్రతీ టీడీపీ కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేసారు. అన్న ఎన్.టి.ఆర్. వ్యవస్థాపకులు గా టీడీపీ పార్టీ అందరి హృదయాలలో చిరస్థాయి గా నిలిచి పోయిందన్నారు.ఈ పార్టీ ప్రతిష్ట కోసం కృషి చేసే అందరికీ ఆయన అభినందనలు తెలియజేసారు.

## రంజాన్ రోజు ముస్లింలకు ఇబ్బందులు ఉండకూడదు

ఈద్గాలు, మసీదుల వద్ద తగిన ఏర్పాట్లు చేయండి
మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం



**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 29:** అనంతపురం జిల్లా అనంతపురం కార్పొరేషన్ పరిధిలోముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పండుగ రోజు వారికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. విదేశీ పర్యటనలో ఉన్న ఆయన మున్సిపల్ అధికారులతో ప్రత్యేకంగా ఫోన్ లో మాట్లాడారు. రంజాన్ రోజు ఈద్గాలు, మసీదులకు పెద్ద ఎత్తున ముస్లింలు సోదరులు వస్తారని.. అక్కడ పరిశుభ్రమైన వాతావరణం ఉండాలన్నారు. సామూహిక ప్రార్థనలు చేసుకునే విధంగా తగిన ఏర్పాట్లు ఉండాలన్నారు. ఎండ వేడిమి దృష్ట్యా వృద్ధులు, చిన్న పిల్లలు ఇబ్బంది పడకూడదన్నారు. అవసరమైన చోట షామియానాలు, తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. మరోవైపు ముస్లిం ప్రజానికానికి ఆయన ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సోదరీ సోదరీమణులు అంతా ఐక్యంగా, సంయనంతో, సంతోషంగా ఈ పండుగను జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పవిత్ర మాసం ఆత్మపరిశీలన, కృతజ్ఞత, భక్తిని తెలియజేయటమే కాకుండా కరుణ, దయ, సేవల విలువలను గుర్తుచేస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దగ్గుపాటి తెలిపారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



**కనిగిరి మార్చి 29 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. వేదాలను తస్కరించిన సోమకుడిని మత్స్యవతారంలో విష్ణువు సంహరించి, వేదాలను బ్రహ్మదేవుడికి అప్పగించిన సందర్భంగా ఉగాది ఆచరణలో కి వచ్చిందని పురాణాలు చెబుతున్నాయన్నారు. ఉగాది పండుగ అంటే తెలుగువారి పండుగ అని, ఉగాది పచ్చడిని తిని కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతారు అన్నారు. ఉగాది అంటే యుగానికి ఆరంభం, ఇది కాస్త కాలక్రమేణ ఉగాదిగా మారింది. ఒక్కో ఏడాది వచ్చే ఉగాదిని ఒక్కో పేరుతో పిలుస్తారు. అంటే ఆ సంవత్సరం పేరుతో ఉగాది పండుగగా మారింది. ఈ ఏడాది అంటే క్రోధి నామ సంవత్సరం మార్చి 29న ముగుస్తుంది. ఆ తరువాత నుండి మార్చి 30 నుంచి శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ప్రారంభం అవుతుందని, పురాణాలు చెబుతున్నాయని దారపనేని పేర్కొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ నాయకులను సత్కరించిన యువ నాయకుడు మనోజ్



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 29:** అనపర్తి మండలం అనపర్తి ఎస్ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేసిన యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి. టిడిపి పార్టీ ఆవిర్భావించిన నాటి నుండి పార్టీ కోసం కృషి చేస్తున్న పలువురు సీనియర్ నాయకులను సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి. ఈ కార్యక్రమలో అనపర్తి నియోజకవర్గం టిడిపి నాయకులు, అనపర్తి, బిక్కవోలు, రంగంపేట, పెదపూడి మండలాల టిడిపి నాయకులు, గ్రామ స్థాయి టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపిల్ ప్లే స్కూల్లో విద్యార్థుల కోసం ఉగాది వేడుకలు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 29:** మండపేట లోని యాపిల్ ప్లే స్కూల్లో విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఒకరోజు ముందుగానే ఘనంగా జరిగాయి. విద్యార్థులందరూ సాంప్రదాయ దుస్తులతో పాఠశాలకు ఉత్సాహంగా హాజరయ్యారు. స్కూల్ కరస్పాండెంట్ బలుసు ప్రజ్ఞ మాట్లాడుతూ చైత్రమాస ఆరంభంలో జరుపుకునే ఈ పండుగ తెలుగువారికి ఎంతో ప్రముఖమైందన్నారు. మామిడి తోరణాలు, షడ్రుచుల ఉగాది పచ్చడి ఈ పండుగ ప్రత్యేకత అన్నారు. తమ విద్యార్థులకు వివిధ పండుగలు, సాంప్రదాయాలపై అవగాహన కల్పించే ప్రయత్నంలో భాగంగా ప్రతి పండుగను తమ స్కూల్ లో నిర్వహిస్తామని ప్రజ్ఞ అన్నారు. శ్రీ విశ్వావసు సంవత్సరం అందరికీ మేలు జరగాలని కోరుకున్నట్లు తెలిపారు. విద్యార్థులందరికీ షడ్రుచుల ఉగాది పచ్చడి పంచారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వ్యవస్థాపకులు రంగా మాస్టారు, టీచర్స్ లౌషిక, సుప్రియ, అన్నపూర్ణ రోషిని, రేణుక పాల్గొన్నారు.

## పామర్రు, అముజురు గ్రామాల్లో రాజ్యసభ సభ్యులు పిల్లి బోస్ సొంత నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 29:** కె. గంగవరం మండలం పామర్రు గ్రామం లో ఎస్సీ పేట అంబేద్కర్ కాలనీ లో, అలాగే అముజూరు గ్రామం లో ఎస్సీ, రజక పేటలలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాజ్యసభ సభ్యులు శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ ఆయనతోపాటు డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు, రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇన్చార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ ఈ కార్యక్రమానికి హాజరైనారు. పామర్రు గ్రామం అంబేద్కర్ కాలనీ లో మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం పామర్రు అముజూరు గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండల కన్వీనర్ పెట్ట శ్రీను , మండల ఎంపీపీ పంపన నాగమణి సుబ్బారావు, పామర్రు ఎంపీటీసీ సాధే కపిల్ ,అంజూరు సర్పంచ్ నానవరపు కల్యాణి శ్రీనివాస్ , పాణింగపల్లి సర్పంచ్ చీకట్ల సునిత గోపాలం,ఎంపీటీసీ నీతిపూడి మధుబాల వెంకటరావు , చిటూరి చిన్ని ,వల్లభరెడ్డి చిన్ని , పెంకే రవిచంద్ర, మెడిశెట్టి శ్రీనివాస్,తాడి నాగరాజు,గేద్దడ సతీష్ బాబు,గుత్తుల పోతురాజు, మెడిశెట్టి గోవిందరాజు, పట్టా రాజేష్, పట్టా గన్నియ్య,కడలి కృష్ణ, ఎస్సీ,బీసీ సంఘాల పెద్దలు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

**అంకుశం న్యూస్ తిరుమల మార్చి 29:** శ్రీ విశ్వావసునామ ఉగాది సంవత్సరాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానముల ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి. వీరబ్రహ్మం భక్తులకు, ఉద్యోగులకు, అర్చకులకు, ప్రజలకు నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన తెలుగు సంవత్సరాదిని ఉత్సాహంగా జరుపుకోవాలని, శ్రీ పద్మావతీ వేంకటేశ్వరుల ఆశీస్సులతో భక్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# ధర్మవరం ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ టీ.ఎస్ చేతన్





**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 29:** ధర్మవరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ఉన్న ఈవీఎం యంత్రాలు, వివిప్యాట్ భద్రపరిచే గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ శనివారం తనిఖీ చేశారు.గోడౌన్‌కు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు .అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఎప్పటి కప్పుడు ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ తనిఖీ జరిగింది అని తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట ధర్మవరం ఆర్డీవో మహేష్, ధర్మవరం ఎమ్మార్వో నటరాజ్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఖలీమ్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి వినయ్ కుమార్, బిజెపి పార్టీ ప్రతినిధి చంద్రశేఖర్, సాకే ఓబులేష్ ,టిడిపి పార్టీ ప్రతినిధి ఫక్రుద్దీన్, జనసేన పార్టీ ప్రతినిధి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న పాలనలో బడుగులకు రాజ్యాధికారం





- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్
- తప్పుడు కేసుల నుంచి కార్యకర్తలకు త్వరలో విముక్తి
- మహానాడులోగా అన్ని పదవుల పంపకం పూర్తి
- పెనుకొండలో భారీ ఎత్తున 'దేశం' ఆవిర్భావ దినోత్సవం పట్టణంలో భారీ ర్యాలీ...

**అంకుశం ప్రతినిధి పెనుకొండలి మార్చి 29 :** టీడీపీ వల్లే బడుగులకు రాజ్యాధికారం సాధ్యమైందని, సూర్య చంద్రులు ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో అన్న ఎన్టీఆర్ జీవించే ఉంటారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. కష్టపడే ప్రతి కార్యకర్తకూ పార్టీ ప్రాధాన్యమిస్తోందన్నారు. దేశంలోనే తొలిసారి కార్యకర్తలకు జీవిత బీమా కల్పించిన పార్టీ కూడా టీడీపీయేనని స్పష్టంచేశారు. 43వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెనుకొండలో మంత్రి సవిత నేతృత్వంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయంలో పసుపు జెండాను మంత్రి ఆవిష్కరించి, ఎన్టీఆర్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడారు. సూర్య చంద్రులు ఉన్నంత వరకూ అన్న ఎన్టీఆర్ జీవించే ఉంటారన్నారు. టీడీపీ స్థాపనతోనే బడుగు, బలహీన వర్గాలకు గుర్తింపు లభించిందన్నారు. అన్న ఎన్టీఆర్ ప్రోత్సాహంతో బడుగులు రాజ్యాధికారంలో భాగస్వామ్యయ్యారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు టీడీపీని మరింత పటిష్ట పరిచారన్నారు. ఒకవైపు పార్టీ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ, అభివృద్ధిపథంలో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేలా నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేశ్ కృషితో టీడీపీ కార్యకర్తలకు ప్రాధాన్యం లభిస్తోందన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తకు రూ.5 లక్షల జీవిత బీమా అందేలా మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకున్నారన్నారు. పేద కార్యకర్తలు అనారోగ్యానికి గురైతే వారికి అండగా ఉంటున్నారన్నారు. కార్యకర్తల బిడ్డల చదువుకు, వివాహాలకు సైతం మంత్ర లోకేశ్ భరోసా ఇస్తున్నారన్నారు. కోటీ కి పైగా కార్యకర్తలు సభ్యత్వ నమోదు చేసుకుని, దేశంలోనే అతిపెద్ద రాజకీయ కుటుంబంగా టీడీపీ ఆవిర్భవించిందన్నారు.

**మహానాడులోగా పదవుల పంపకం**

మే నెలాఖరులో జరిగే టీడీపీ మహానాడుకు కడప వేదికైందని మంత్రి సవిత వెల్లడించారు. మహానాడులో పార్టీ కమిటీలతో పాటు అనుబంధ కమిటీల పదవులను కూడా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. దీంతో ప్రతి బూత్ కు నలుగురు యువకులను నియమించనున్నట్లు తెలిపారు. వారికి ఉపాధి అవకాశాలు కూడా పార్టీయే చూసుకుంటుందన్నారు. నామినేటెడ్ పదవులు సైతం భర్తీ చేస్తున్నామన్నారు. పార్టీ కోసం కష్టపడిని కార్యకర్తలకే పదవుల్లో ప్రాధాన్యమిస్తున్నామన్నారు.

**పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి...**

ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందజేయాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని మంత్రి సవిత స్పష్టంచేశారు. దీపం పథకం-2కు సంబంధించి క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వాటిని పరిష్కరించి, అర్హులకు పథకం ఫలాలు అందజేయాలని కార్యకర్తలకు మంత్రి సవిత సూచించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచారన్నారు. ఇసుకతో పాటు మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. త్వరలో తల్లికి వందనం, రైతు భరోసా పథకాలను కూడా అమలు చేయబోతున్నామన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అందరికీ ఏడాదికి రూ.15 వేలు అందజేస్తామన్నారు.

**కేసుల నుంచి టీడీపీ క్యాడర్ కు విముక్తి**

గత జగన్ ప్రభుత్వం తప్పుడు కేసులను అనేక మంది టీడీపీ నాయకులపై బనాయించిందని మంత్రి సవిత తెలిపారు. తప్పుడు కేసుల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలకు విముక్తి కల్పించడానికి సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. తప్పుడు కేసులు బనాయించబడిన వారు తమ పేర్లు ఇస్తే, సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళతానన్నారు. నీరు-చెట్టు బిల్లులు సైతం త్వరలో మంజూరు చేస్తామని మంత్రి సవిత కార్యకర్తలకు, నాయకులకు భరోసా ఇచ్చారు.

**పట్టణంలో భారీ ర్యాలీ..**

అంతకుముందు టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంత్రి సవిత నేతృత్వంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఎన్టీఆర్ సర్కిల్ వరకు సాగింది. అక్కడున్న ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి సవిత పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గంలో ని 5 మండలాల లోని 200 మంది సీనియర్ నాయకులను, కార్యకర్తలను మంత్రి సవిత ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోల్ల కుంట అంజనప్ప గారు పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యాకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లును ఐక్యంగా అడ్డుకుందాం.

దేశ రాజ్యాంగ, లౌకిక వ్యవస్థను కాపాడుకుందాం.

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ






**అంకుశం ప్రతినిధి విజయవాడ మార్చి 29:** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న వక్ఫ్ సవరణ బిల్లు దేశ లౌకిక, ప్రజాస్వామిక వ్యవస్థకు పెను ప్రమాదమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఉద్ఘాటించారు. దేశ రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామిక వ్యవస్థలను కాపాడుకునేందుకు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈరోజు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన మహా ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చినప్పటి నుంచి గత పదేళ్ల కాలంలో ముస్లిం మైనార్టీలపై ప్రత్యక్ష దాడులకు పాల్పడుతుందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో ముస్లిం మైనార్టీల ఆస్తులపై బుల్డోజర్లను నడుపుతున్నదన్నారు. భారతదేశ లౌకిక వ్యవస్థకు తూట్లు పొడిచేలా మోడీ సర్కార్ పక్కా ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు వక్ఫ్ సవరణ బిల్లుపై తమ వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు తీసుకొస్తూ ముస్లింల పైనే కాకుండా భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం మీద దాడికి పాల్పడుతున్నదని విమర్శించారు. ముస్లింల హక్కులను కాలరాసే బిల్లుకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. ఈ దేశం అన్ని మతాల సమ్మిళతమన్నారు. చివరకు హిందువులకి కూడా నరేంద్ర మోడీ అన్యాయం చేస్తున్నారన్నారు. దేశ రాజ్యాంగ పరిరక్షణకు, లౌకిక వాదాన్ని కాపాడేందుకు దేశంలో ఉన్న ముస్లిం మైనార్టీలు, కాంగ్రెస్, కమ్యూనిస్టులు, సెక్యులర్ పార్టీలు, అంబేద్కరిస్టులు అందరూ ఐక్యంగా పోరాడాలని రామకృష్ణ పిలుపునిచ్చారు

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాల్లో పాల్గొన్న మంత్రి సుభాష్

అంబరాన్నంటిన టిడిపి కేడర్ సంబరాలు





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 29:** రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని ఎగరవేసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వర్యులు శ్రీ వాసంశెట్టి సుభాష్ . స్వర్గీయ ఎన్టీఆర్ చేతుల మీదుగా పార్టీ ఆవిర్భవించి, దార్శికనేత, స్వర్ణాంధ్ర రథసారథి, ముఖ్యమంత్రి చంద్రబాబు గారి సారథ్యంలో తీర్చుదిద్దుకుని జాతీయస్థాయిలో విరాజిల్లుతున్న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ నేతలకు, కార్యకర్తలకు, అభిమానులకు మంత్రి సుభాష్ శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ సీనియర్ నాయకులు శ్రీ వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. పలువురు పార్టీ సీనియర్ నాయకులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

## తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న టిడిపి ఇన్చార్జి మనోజ్



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 29:** అనపర్తి మండలం రామవరం, పొలమూరు,ఎన్టీఆర్ మూలా రెడ్డి నగర్, అనపర్తిలలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు విగ్రహాలకు నివాళులర్పించి, టిడిపి జెండాలను ఆవిష్కరణ చేసిన యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి. ఈ కార్యక్రమలో అనపర్తి నియోజకవర్గం టిడిపి నాయకులు, అనపర్తి, బిక్కవోలు, రంగంపేట, పెదపూడి మండలాల టిడిపి నాయకులు, గ్రామ స్థాయి తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదవారి గురించి దేశంలోనే మొదటిసారి ఆలోచించిన మానవతావాది ఎన్టీఆర్ :

ఎంపి కేశినేని శివనాథ్

టిడిపి ప్రధాన కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరు

ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన ఎంపి కేశినేని శివనాథ్





**అంకుశం ప్రతినిధి అమరావతి : మార్చి 29 :** నలభై మూడేళ్ల క్రితం తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు జాతి ఆత్మగౌరవం దేశవ్యాప్తంగా నిలబెట్టిన మహనీయుడు నందమూరి తారక రామారావు. సమాజమే దేవాలయ-పేద ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం గురించి దేశంలోనే మొదటిసారి ఆలోచించిన మానవతావాది ఎన్టీఆర్ అని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కొనియాడారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాయలంలో శనివారం జరిగిన 43వ టిడిపి ఆవిర్భావ వేడుకలకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) హాజరయ్యారు.టిడిపి కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ జెండా ఎగరవేయగా, జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత లతో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మీడియా తో మాట్లాడారు. సమాజంలోని రాజకీయ అసమానతలను తుడిచిపెడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాధికారం దక్కేలా తెలుగు పార్టీకి అవకాశం కల్పించటంతో పాటు, ప్రజల సంక్షేమానికి తెలుగు దేశం పార్టీ బాటలు వేసిందన్నారు. ఎన్టీఆర్ ఆనాడు అమలు చేసిన ఆస్తిలో స్త్రీలకు హక్కు, పేదలకు పక్కా ఇళ్లు, వృద్ధాప్య ఫించన్లు, పటేల్-పట్వారీ వ్యవస్థ రద్దు వంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సీఎంచంద్రబాబు ,మంత్రి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీని ముందుకి నడిపిస్తున్నారన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ కి ప్రపంచ పటంలో గుర్తింపు లభించిందంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి కారణమన్నారు. తెలుగు దేశం పార్టీకి బలం బలగం కార్యకర్తలే అంటూ, వారికి అండగా నిలబడతామన్నారు.